ఊపందుకుంటున్న ధాన్యం కొనుగోళ్లు

- కేంద్రాలు ప్రారంభించినా ఆలస్యంగా కొనుగోళ్లకు శ్రీకారం
- ఇప్పటి వరకు 22,513 మెట్రిక్ టన్నులు కొనుగోలు
- కొనుగోలు చేసిన ధాన్యం విలువ రూ. 52.23 కోట్లు
- సన్న ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్



(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

యాసంగి వరి ధాన్యం కొనుగోళ్లు ము మ్మరమయ్యాయి. జిల్లా వ్యాప ్తంగా 336 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న ట్లు ప్రకటించి 328 కేంద్రాలను తెరిచింది. 277 కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ప్రారం భమయ్యాయి. ఆయా గ్రామాల్లో వరి కోతలు ప్రారం భం కాక, కొన్ని ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడానికి ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులకు సమ యం చిక్కక కొనుగోళ్లు ఆలస్యమ య్యాయి. గత శనివారం నుంచి ఆయా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు ముమ్మరం చేశారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 3,311 మంది రైతులకు చెందిన 22,513 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం విలువ 52.33 కోట్లు కాగా 76 లక్షల రూపాయలు 58 మంది రైతుల ఖాతాల్లో జమ చేశారు.

● 1,408 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం కొనుగోలు

కొనుగోలు చేసిన ధాన్యంలో 1,408 మెట్రిక్ టన్నుల ధాన్యం సన్న రకాలకు చెందింది కాగా, ఈ ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల చొప్పున బోనస్ చెల్లిస్తున్నారు. గత సంవత్సరం ఇదే తేదీ వరకు యాసంగిలో 38,896 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈసారి కొనుగోళ్లు కొంత ఆలస్యమయ్యాయి. మరో 15 రోజుల్లో రెట్టింపు ధాన్యం కొనుగోళ్లు పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు.

● యాసంగిలో 2,66,896 ఎకరాల్లో వరి సాగు

ఈ యాసంగిలో 2,66,896 ఎకరాల్లో వరి సాగు చేశారు. ఇందులో 1,99,051 ఎకరాల్లో దొడ్డు రకాలను సాగు చేయగా, 67,845 ఎకరాల్లో మాత్రమే సన్న రకాలను సాగు చేశారు. యాసంగిలో సన్న రకాల వరి ధాన్యం మిల్లింగ్ చేసినప్పుడు బియ్యం ఎక్కువ శాతం నూకగా మారే అవకాశాలు ఉన్నది. దీంతో రైతులు సన్న ధాన్యం సాగు చేయడానికి అంతగా ఆసక్తి చూపించలేదు. ఈ సీజన్‌లో సన్న ధాన్యం సాగు చేస్తే బోనస్ చెల్లిస్తామన్న ప్రకటన ఆలస్యంగా వెలువడడంతో అప్పటికే చాలా మంది దొడ్డు రకాలను సాగు చేశారు.


● 5,86,723 మెట్రిక్ టన్నుల దిగుబడి అంచనా

యాసంగిలో 5,86,723 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. దిగుబడిలో రైతుల సొంత అవసరాలు, విత్తన పంటను మినహా యిస్తే 3,60,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుం దని అంచనా వేశారు. ఇందులో 2,74, 946 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం వరి ధాన్యం 85,054 మెట్రిక్ టన్నుల సన్న రకం వరి ధా న్యం ఉంటుందని భావించారు. ఇప్పటి వరకు 21,105 మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం 1,408 మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం మాత్రమే కొనుగోలు కేంద్రాల్లోఖరీదు చేశారు. ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లుల కు తరలిస్తు న్నారు. మిల్లర్లు ఆ ధాన్యం తమ మిల్లులకు చేరినట్లుగా క్లియరెన్స్ ఇవ్వగానే కొనుగోళ్లు నమోదు చేసి రైతుల ఖాతాలకు డబ్బు జమ చేసే ఏర్పాట్లు చేస్తున్నారు. మార్కెట్‌లో సన్న రకం వరి ధాన్యంలో జైశ్రీరాం, హెచ్ఎంటి రకాలకు డిమాండ్ ఉంది. ఆ రకం సాగు చేసిన రైతులు ధాన్యా న్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే అవ కాశం లేదు. ఎక్కువ ధరలకు మిల్లర్లకు అమ్మడం గాని లేక తామే మిల్లింగ్ చేసి బియ్యం అమ్మే అవకాశాలు ఉన్నాయి.

● 40 వేల ఎకరాల్లో విత్తన పంట

జిల్లాలో సాగైన వరి విస్తీర్ణంలో 40 వేల ఎక రాలు విత్తన పంట ఉన్నది. హుజూరాబాద్ డివిజ న్‌లో 75 శాతం పొలాలు కోసి పంట నూర్పిడి చేసినా అందులో అత్యధికం విత్తన పంట కావ డంతో ఆయా కంపెనీలు రైతులతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం పండిన దిగుబడిని కొనుగోలు చేశారు. దీంతో ఆ డివిజన్‌లోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అంతంత మాత్రంగానే కొనుగోలు కేంద్రాలకు వస్తున్నది.

మే 1 నుంచి చేతి రాత శిక్షణ తరగతులు



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆర్ట్స్ ఫిజికల్ వర్క్ ఎడ్యుకేషనల్ టీచర్స్ అసోసియేషన్ (టీఏపీడ బ్ల్యూఈటీఏ) ఆధ్వర్యంలో మే 1 నుంచి శిక్షణ తరగ తులు నిర్వహిస్తు న్నట్లు జిల్లా అధ్యక్షుడు తాడూరి లక్ష్మీనారాయణ ఒక ప్రటక నలో తెలిపారు. నగరంలోని వాణినికేతన్ కిడ్స్ కేర్ పాఠశాలలో మే 1 నుంచి 10వ తేదీ వరకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. శిక్షణలో చేతి రాత, తెలుగు, ఇంగ్లీష్‌లో శిక్షణ ఇవ్వనున్నామన్నారు. పది నుంచి 45 సంవత్సరాల వరకు ఉన్న వారు పాల్గొన వచ్చన్నారు. ఈ నెల 30లోపు టీఏపీడబ్ల్యూఈటీఏ కార్యాలయం, శ్వేతా హోటల్ అవుట్ గేట్, హౌస్ నం. 7/1/146, బస్టాండ్ పక్కన రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా శివకుమార్



కరీంనగర్ లీగల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఎస్ శివకుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. హైదరా బాద్ కమర్షియల్ డిసిప్యూట్స్ కోర్టు నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. గతంలో ఇక్కడ జిల్లా జడ్జిగా పనిచేసిన బి ప్రతిమ జనగాం జిల్లా జడ్జిగా బదిలీ అయ్యారు. కరీంనగర్ ఏసీబీ ప్రత్యేక కోర్టు న్యాయమూర్తిగా జె విక్రమ్, ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తిగా జె కవిత బాధ్యతలు చేపట్టారు.

రేపు కార్మిక సంఘాల జిల్లా సదస్సు

భగత్‌నగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కార్మిక సంఘాల జిల్లా సదస్సును ఈ నెల 25న కరీంనగర్‌లో నిర్వహిస్తున్నామని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్ తెలిపారు. కరీంనగర్ బైపాస్‌లోని సిమెంట్ గోదాం హమాలీ కార్మికుల సమావేశం బుధవారం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె సన్నాహక సదస్సును 25న నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశానికి కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సమావేశంలో సిమెంట్ గోదాం హమాలీ సంఘం అధ్యక్షుడు జంగం తిరుపతి, బాగోతం వీరయ్య, ననవేని కొమురయ్య, శ్రీనివాస్, పల్లెర్ల రాములు గౌడ్, ముత్యాల శ్రీనివాస్, దానవేని కొమురయ్య, ఉపారం శ్రీనివాస్, జక్కుల ఐలయ్య, దొంగల శ్రీనివాస్ పాల్గొన్నారు.

మతంపేరుతో మారణ హోమం అవివేకం

గణేష్‌నగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మతం పేరుతో మారణ హోమం సృష్టించాలను కోవడం అవివేక మని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. కరీంనగర్ తెలం గాణ చౌక్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం దహనం చేశారు. అనంతరం మృతుల కుటుంబాలకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగ్రవాద మూర్ఖత్వానికి మతం ప్రామాణికమైందన్నారు.



కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

జమ్మకశ్మీర్‌లో ఉగ్రమూకల దాడిని తీవ్రంగా ఖం డించారు.

● ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెం దిన వారికి సంతాప సభ నిర్వహిం చారు. కార్యక్రమంలో ఇండియన్ మెడికల్ అసోసియే షన్ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్, సెక్రె టరీ సిరిపురం నవీన్‌కుమార్, పి కిషన్, బీఎస్ రావు, భాగ్యరెడ్డి, రాంకిరణ్, చైతన్యరెడ్డి, వెంక టేశ్వర్లు, రమణాచారి, మోహన్‌కుమార్, ఎన మల్ల శ్రీదేవి, శ్రీలత, విజయమోహన్‌రెడ్డి, రాజ్‌కుమార్, ప్రియాం క పాల్గొన్నారు.

● ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

కశ్మీర్‌లోని పహల్గాంలో దాడిని నిరసిస్తూ కరీంనగర్ తెలంగాణచౌక్‌లో ఉగ్రవాదుల దిష్టి బొమ్మను బీజేవైఎం ఆధ్వర్యంలో బుధవారం దహనం చేశారు. ఈ సంద ర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు దురిశెట్టి సంపత్ మాట్లాడు తూ పహల్గాం ఘటన తీవ్ర దిగ్భ్రాంతి కలిగిం చిందన్నారు. మతం అడిగి మరీ మారణకాండ సృష్టించడం దారుణమన్నారు. ఉగ్రవాదుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మృ తుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు తెలిపారు. దాడి ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు అవినాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు తోట సాయి, సంపత్, అనిల్, అజయ్, పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పారపల్లి శ్రీనివాస్, ప్రవీణ్, శశికుమార్, జిల్లా కార్యదర్శులు విజయ్, కుమార్, మహేశ్ పాల్గొన్నారు.



ఉగ్రవాది దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేవైఎం నాయకులు

నేటి నుంచి పాఠశాలలకు వేసవి సెలవులు



కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలకు వేసవి సెలవులు గురువారం నుంచి ప్రారంభంకానున్నాయి. బుధవారం అన్ని పాఠశాలల్లో విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులను అందజేశారు. గురువారం నుంచి జూన్ 11వ తేదీ వరకు ఎప్పటిలాగే వేసవి సెలవులను ప్రకటించారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభం అవుతాయి. వేసవి ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లో సెలవుల్లో పాఠశాలల్లో తరగతు లను నిర్వహించవద్దని, ఎవరైనా పాఠశాలలు ఓపెన్ చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ఇన్నాళ్ళు పుస్తకా లతో కుస్తీ పట్టిన విద్యార్థులు ఇకపై ఆట పాటలతో కుటుంబసభ్యులు, బంధుమిత్రులతో సంతోషంగా గడుపుతారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున ఇళ్లలోనే ఉంటూ వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, చెరువులు, కుంటల్లో ఈతకు వెళ్లకుండా చూసుకోవాలని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నేటి నుంచి బాలభవన్‌లో వేసవి శిక్షణ

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కలెక్టర్, విద్యాశాఖ సహకారంతో బాలభవన్ ఆధ్వర్యంలో గురువారం నుంచి వేసవి శిక్షణ తరగతులు ప్రారంభం కానున్నాయి. జూన్ 10వ తేదీ వరకు ప్రతీ రోజు ఉదయం 7 గంటల నుంచి 12 గంటల వరకు జరిగే శిక్షణ తరగతులు ఉంటాయని బాలభవన్ సూపరెండెంట్ కట్ట మంజులాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణకు 5 నుంచి 16 సంవత్సరాల వయస్సు ఉన్న వారు అర్హులని చెప్పారు. ఔత్సాహిక బాల బాలికలు తమ ఆధార్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో అందించి పేర్లను అంబేద్కర్ స్టేడియంలోని శిక్షణ శిబిరంలో నమోదు చేసుకోవాలని సూచించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు రాధిక అబాకస్, రాజేందర్ కర్రసాము, 9 నుంచి 10 వరకు సుహాసిని శాస్త్రీయ నృత్యం, 8 నుంచి 9 వరకు మల్లిక యోగా, 11 నుంచి 12 వరకు అనూప్ చెస్ నేర్పిస్తారని తెలిపారు. 9 నుంచి 10 వరకు శ్రీధర్ మృదంగం, 8-30 నుంచి 10 వరకు రాధాకృష్ణ నృత్యం, 10 నుంచి 11 వరకు మంజులాదేవి సంగీతం, 11 నుంచి 12 వరకు సూర్యశ్రీ మెహందీ, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, 11 నుంచి 12 వరకు కృష్ణకుమార్ డ్రాయింగ్ నేర్పిస్తారని చెప్పారు. అబాకస్ సోమ, బుధ, శుక్ర వారాల్లో, చెస్ మంగళ గురు, శని వారాల్లో మాత్రమే నేర్పుతారని తెలిపారు. ప్రతీ ఆదివారం సెలవు ఉంటుందన్నారు.

పెన్షనర్స్ ధర్నాను విజయవంతం చేయాలి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద 29న నిర్వహిస్తున్న ధర్నాను విజయవంతం చేయా లని ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, గౌరవ అధ్యక్షుడు కట్టా నాగభూషణాచారి ఒక ప్రకటనలో కోరారు. ప్రభుత్వం స్పందించి పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

భూ భారతిలో తప్పుల సవరణకు అవకాశం

● కలెక్టర్ పమేలా సత్పతి

చొప్పదండి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రైతుల భూములకు సంబంధించి పాస్ పుస్తకాల్లో పొరపాట్ల, తప్పుల సవరణకు భూ భారతి చట్టంలో అవకాశం కల్పించారని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బుధవారం చొప్ప దండిలో భూ భారతి చట్టం-2025 పై ఏర్పా టు చేసిన అవగాహన సదస్సుకు ఆమె హాజర య్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసు కొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్‌లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభించనుందని తెలి పారు. సమావేశంలో ఆర్డీవో మహేశ్వర్, తహ సీల్దార్ నవీన్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వ్యవసాయ ఏడీ ప్రియ దర్శిని, మండల ప్రత్యేక అధికారి తిరుపతిరావు, ఏవో వంశీకృష్ణ, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి,పద్మాకర్ రెడ్డి పాల్గొన్నారు.

● కార్మికుల పిల్లలను పాఠశాలలో చేరేలా ప్రోత్సహించాలి

వలస కార్మికుల పిల్లలను వచ్చే విద్యా సంవత్సరం నుంచి పాఠశాలల్లో చేరే విధంగా ప్రోత్సహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అ న్నారు. మండలంలోని గుమ్లాపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో వలస కార్మికుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక తరగతి గదిని ఆమె పరిశీలించారు. ఈ సంద ర్భంగా



మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

ఆమె మాట్లాడుతూ వలస కార్మికుల పిల్లలు కార్మికులుగా మారకూడదని ఉద్దేశం తోనే జిల్లాలో ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా ఆమె కార్మికుల పిల్లలతో హిందీ, ఒడియా భాషల్లో ముచ్చటించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నవీన్ కుమార్, ఎంఈవో శ్రీనివాస్, ప్రధానో పాధ్యాయులు జి వీరేశం, శ్రీలత పాల్గొన్నారు.

● మహిళలు పోషకాహారం తీసుకోవాలి

ప్రతి మహిళ తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. చొప్పదం డిలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన పోషణపక్షం ముగింపు ఉత్సవా లకు ఆమె హాజరయ్యారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లా డుతూ మహి ళలు ఆకుకూరలు, కూరగా యలు, పండ్లు, చిరుధాన్యాలతో వండిన ఆహారం తీసుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళ లందరికీ ఉచిత వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. పోషకా హారం ఇవ్వడంతోపాటు కార్పొరేట్‌కు దీటుగా విద్యను నేర్పుతున్న అంగన్ వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లోపు పిల్లలం దరిని చేర్పించాలని సూచించారు. అనంతరం అంగన్వాడి పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లు అందజేశారు. గర్భిణు లకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి, సీడీపీవో నర్సిం గా రాణి, ప్రత్యేక అధికారి తిరుపతిరావు, డీసీపీవో పర్వీన్, తహసీల్దార్ నవీన్ కుమార్, మెడికల్ ఆఫీసర్ శ్రీకీర్తన, సూపర్వైజర్ శశికుమారి, సిబ్బంది పాల్గొన్నారు.

పుస్తకాన్ని నమ్మితే ఉజ్వల భవిష్యత్తు

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పుస్తకాన్ని నమ్ము తూ ప్రణాళికలతోకష్టపడి చదివి నవారికి ఉజ్వల భవిష్యత్తు ఉం టుందని శాతవాహన యూనివ ర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవి కుమార్ అన్నారు. బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం సంద ర్భంగా జిల్లా గ్రంథాలయంలో లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ సౌజన్యంతో నిర్వహించిన కార్య క్రమానికి ఆయన ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. ఎంత సేపు చదివామనేది ముఖ్యం కాదని ఎంత జ్ఞానం సంపాదించామనేదే ముఖ్యమని అన్నా రు. ఎంచుకున్న లక్ష్యాలను చేరే వరకు విశ్ర మించవద్దని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, అనుముల దయాకర్, మహేందర్, లైబ్రేరియన్ సరిత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శాతవాహన యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రవికుమార్

● ప్రపంచ పుస్తక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలకు ఇంగ్లిష్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 40 మంది విద్యార్థినులు జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు. వివిధ పుస్తకాలను పరిశీలించారు.

అధిక లోడ్ తో అదనపు బిల్లులు

● మీటర్లపై భారం పడకుండా చూస్తే మంచిది

6

అంతర్రాష్ట్ర దొంగ రిమాండ్

6

ఇష్టానుసారంగా సీసీరోడ్ల తవ్వకాలు

● పట్టించుకోని మున్సిపల్ అధికారులు

8

రోడ్డు ప్రమాదానికి కారణమైన డ్రైవర్‌పై కేసు

ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదానికి కారణమైన సంఘటనలో మండల కేంద్రానికి చెందిన వాహన డ్రైవర్ మేఘ రాజుపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రమాకాంత్ బుధవారం తెలిపారు. ఈనెల 22న రాత్రి పెద్దపల్లి జిల్లాలోని రాఘాపూర్‌కు చెందిన ఏనుగుల సదయ్య తన వరికోత యంత్రంతో మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లోని వరికోసి ఎల్లారెడ్డిపేట వైపు వెళ్తున్నాడన్నారు. మండల కేంద్రంలోని మేఘరాజు కారును అతివేగం, అజాగ్రత్తగా నడిపి వరికోత యంత్రాన్ని వెనుకనుంచి ఢీకొట్టాడని చెప్పారు. ప్రమాదంలో వరికోత యంత్రం భాగాలు ధ్వంసమయ్యాయని, సుమారు రూ.5 లక్షల నష్టం వాటిల్లిందని తెలిపారు. బాధితుడు సదయ్య ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ మేఘ రాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఎస్ఐ రమాకాంత్ వివరించారు.

దొంగతనం కేసులో నిందితుడికి జైలుశిక్ష

జగిత్యాలరూరల్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): జగిత్యాల రూరల్ స్టేషన్ పరిధిలోని బాలపల్లి, జాబితాపూర్ గ్రామాల్లో గల కొత్తరాజేశ్వరస్వామి, లలితపరమేశ్వరి ఆలయాల్లో 2024 అక్టోబర్‌లో దొంగతనానికి పాల్పడ్డ తాటిపల్లి గ్రామానికి చెందిన వడ్లూరి నాగరాజుకు అనే నిందితుడికి 4 నెలల 11 రోజులు జైలు శిక్షతో పాటు రూ.400 జరిమానా విధించారు. కోర్టులో కానిస్టేబుల్‌రామకృష్ణ సాక్షులను ప్రవేశపెట్టగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజని వాదనలు వినిపించారు. సాక్ష్యాధారాలు రుజువుకావడంతో బుధవారం నిందితుడికి శిక్ష విధిస్తూ జడ్జి శ్రీనిజ కొహిర్కర్ తీర్పు వెలువరించారు.

చెరువులో యువకుడి గల్లంతు

జగిత్యాల అర్బన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జగిత్యాలలోని చింతకుంట చెరువులో బుధవారం పట్టణానికి చెందిన నీలి మల్లికార్జున్(35) అనే యువకుడు గల్లంతయ్యాడు. ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం పట్టణానికి చెందిన నీలి భీమక్క అనే వృద్ధురాలు మృతిచెందగా మనవడి వరస అయ్యే మల్లికార్జున్ దినకర్మకు హాజరయ్యాడు. అనంతరం స్నానం చేయడానికి చెరువులోకి దిగాడు. చెరువులోని ఒక ఒడ్డు నుంచి మరో ఒడ్డుకు ఈత కొడుతుండగా మధ్యలోనే మునిగిపోయాడు. రెండు ఒడ్ల మధ్య సుమారు 150మీటర్లకు పైగా దూరం ఉండడంతో ఈదలేక మధ్యలోనే మునిగిపోయాడని ప్రత్యక్షసాక్షులు తెలిపారు. అయితే బంధువులు అతడిని కాపాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. పోలీసులు గజఈతగాళ్ల సహాయంతో చెరువులో గాలింపు చేపట్టినా ఆచూకీ లభ్యం కాలేదు.

వేర్వేరు ప్రాంతాల్లో వడదెబ్బతో ఇద్దరి మృతి


రమేష్(ఫైల్)

రామడుగు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రామడుగు మండలం గోపాల్‌రావుపేటకు చెందిన కల్లెం రమేష్(55) వడదెబ్బతో మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రమేష్ వివిధ పనుల నిమిత్తం ఎండలో తిరిగాడు. సాయంత్రం ఇంటికి చేరుకున్నాడు. రాత్రివాంతులు,విరేచనాలతో బాధ పడుతూ అర్ధరాత్రి మృతిచెందినట్లు తెలిపారు.

యైటింక్లయిన్‌కాలనీ: వడదెబ్బతో కాలనీలో పుల్లూరి రమేష్(37) అనే వ్యక్తి బుధవారం మృతి చెందాడు. కాలనీలో ఉంటూ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్న రమేష్ మూడు రోజుల పాటు విధులకు వెళ్లి బుధవారం ఇంటికి వచ్చాడు. నీరసంగా ఉన్న రమేష్‌ను కుటుంబ సభ్యులు గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లగా వడదెబ్బ తగిలిందని వైద్యులు మందులు ఇచ్చారు. ఆసుపత్రి నుంచి ఇంటికి రాగా ఇంటి ముందు రమేష్ కుప్పకూలాడు. బంధువులు గోదావరిఖని ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే రమేష్ మృతి చెందినట్టు వైద్యులు ధ్రువీకరించారు.



అధిక లోడ్‌తో అదనపు బిల్లు

- మీటర్లపై భారం పడకుండా చూస్తే మంచిది
- అవసరానికి అనుగుణంగా మీటర్ తీసుకుంటే మేలు

గణేశ్‌నగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వేసవిలో విద్యుత్ పొదుపు పాటించకుంటే అదనంగా చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. బిల్లు అధికంగా వస్తే అదనంగా డెవలప్‌మెంట్ చార్జీలు చెల్లించాలి. ఈ బిల్లులు అధికంగా వచ్చిన సమయంలో డెవలప్‌మెంట్ చార్జీలు చెల్లించాలని విద్యుత్ అధికారులు నోటీసులు జారీ చేస్తారు. మీటర్‌కు దరఖాస్తు చేసుకున్న సమయంలోనే వినియోగదారుల్లో చాలామంది ఒక కిలోవాట్ సామర్థ్యం చాలంటూ డీడీలు చెల్లిస్తారు. ఆ సమయంలో నాలుగు బల్బులు, రెండు ఫ్యాన్లు, టీవీ ఉన్నట్లు పేర్కొంటారు. తర్వాత ఇంట్లో కూలర్లు, ఏసీలు, ఫ్రిజ్లు, వాషింగ్ మిషన్లు, రైస్ కుక్కర్లు, గీజర్లు అదనంగా వచ్చి చేరుతుంటాయి. దీంతో దరఖాస్తు చేసుకున్న దానికంటే అధికంగా లోడు పెరిగి భారం విద్యుత్ ఫీడర్లపై పడుతుంది. దీంతో విద్యుత్ అధికారులు అధిక భారాన్ని అధిగమించడానికి కొత్త విద్యుత్ స్తంభాలు, విద్యుత్తు లైన్లు వేయాల్సి ఉంటుంది. ఇందుకయ్యే ఖర్చును ఎవరైతే అధిక లోడు విని యోగించుకుంటున్నారో వారిపై వేస్తారు.

- **అవగాహన లేక..:** డెవలప్‌మెంట్ చార్జీల విషయమై చాలా మందికి అవగాహన ఉండదు. ఈ విషయంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. ముందుగా ఇంట్లోకి అదనంగా ఉపకరణాలు తీసుకొస్తే వాటికి విద్యుత్ ఎంత అవసరమో తెలుసుకోవాలి. విద్యుత్ అధికారులతో మాట్లాడి మీటర్ పరిధిని మార్చాలని దరఖాస్తు చేసుకోవాలి. అదనంగా కిలోవాట్‌కు 1,200 రూపాయలు సెక్యూరిటీ డిపాజిట్ కింద 200 రూపాయలను మీసేవలో చెల్లిస్తే మీటర్ పరిధి వారం రోజుల్లో మారుతుంది. దీంతో అధిక చార్జీలు ఉండవు. ఒకేసారి వినియోగించినప్పుడు అధిక లోడ్ నమోదవుతుంది. ఈ సమస్యను నుంచి బయటపడాలంటే మీటర్ల సామర్థ్యం పెంచుకోవడమే ఉత్తమమని విద్యుత్ అధికారులు చెబుతున్నారు.

మీటర్లపై భారం పడకుండా చూడాలి

మేక రమేశ్‌బాబు, టీజీఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ



మీటర్ తీసుకునే ముందు ఎన్ని కిలో వాట్లు అవసరం ఉంటుందో విద్యుత్ అధికారులకు చెబితే బాగుంటుంది. అధిక చార్జీల భారం పడకుండా ఉంటుంది. తక్కువ కిలోవాట్‌కు డిపాజిట్ చెల్లించి ఆ తరువాత వచ్చే అధిక బిల్లులతో ఇబ్బంది పడొద్దు. కార్యలయల చుట్టూ తిరిగినా విద్యుత్ బిల్లులు తగ్గకపోగా అదనపు చార్జీల భారం పడుతుంది. విద్యుత్ వినియోగదారులు అధికారులను సంప్రదించి బిల్లులు చెల్లించి అదనపు లోడ్‌ను రెగ్యులర్ చేయించుకోవాలి.

చట్టంతో ఆడుకున్న చెన్నమనేనిని కఠినంగా శిక్షించాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్
- ఆదిశ్రీనివాస్ వాంగ్మూలం నమోదుచేసిన సీఐడీ పోలీసులు


హైదరాబాదులోని సీఐడీ కార్యాలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతున్న ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్

వేములవాడ, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): భారత పౌరుడు కాకుండానే శాసనసభ్యుడిగా పోటీచేసిన మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు చెన్నమనేని రమేష్‌ను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో భారత పౌరసత్వం పొందారని నిర్ధారిస్తూ చెన్నమనేని రమేష్ పౌరసత్వాన్ని హైకోర్టు రద్దుచేసిన నేపథ్యంలో ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ ఆదిశ్రీనివాస్ సీఐడీ పోలీసులకు ఫిర్యాదుచేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం సీఐడీ పోలీసులు ఆది శ్రీనివాస్ వాంగ్మూలాన్ని నమోదు చేశారు. అనంతరం సీఐడీ కార్యాలయం ఆవరణలో ఆది శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ చెన్నమనేని రమేష్‌బాబు భారతీయుడు కాకుండానే భారతీయుడని చట్టసభల్లో అడు గుపెట్టారని, ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరినట్లు తెలిపారు. చట్టంతో ఆడు కున్న వ్యక్తిని కఠినంగా శిక్షించడం ద్వారా భవిష్యత్తులో ఇలాంటి పొరపాటు ఎవరూ చేయకుండా చూడవచ్చన్నారు. ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు రమేష్ బాబు ఏ దేశ పాస్‌పోర్టు మీద భారతదేశానికి వచ్చారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. భారత దేశ పౌరుడైతేనే జడ్పీటీసీగా, ఎంపీటీసీగా, సర్పంచ్‌గా, ఎమ్మెల్యేగా ఎం పీగా పోటీచేయాలని మనదేశ చట్టం చెబుతుందన్నారు. దేశ పౌరుడు కాదని తీర్పువచ్చిన నేపథ్యంలో అధికా రులు విచారణ జరిపి 2009 నుంచి ఎమ్మెల్యేగా ఉన్న కాలాన్ని సరిచేయాలని, ఈ తీర్పుతో న్యాయస్థానాలపై గౌరవం పెరిగిందని, 14 సంవత్సరాల పోరాటంలో తనకు అండగా ఉన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

చికిత్స పొందుతూ వివాహిత మృతి

కొడిమ్యాల, ఏప్రిల్23 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రానికి చెందిన దుబ్బాక జమున(26) అనే వివాహిత కొద్ది రోజుల క్రితం ఆత్మహత్యాయత్నం చేయగా మంగళవారం రాత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కొడిమ్యాల ఎస్సై ఎస్.సందీప్ తెలిపారు. జమునకు గత సంవత్సరం మార్చిలో కొడిమ్యాలకు చెందిన దుబ్బాక రాహుల్‌తో వివాహం జరిగింది. ఆరు నెలల నుంచి ఆమెభర్త రాహుల్, మామ దుబ్బాక లక్ష్మీనారాయణ అదనపు వరకట్నం కోసం వేధింపులకు గురి చేశారని మృతురాలి తల్లి కొమ్ము పోషవ్వ ఫిర్యాదు చేసింది. భర్త, మామ అదనపు వరకట్నం వేధింపులతో ఈనెల 21న ఫినాయిల్ తాగి ఆత్మహత్యాయత్నం చేయగా జగిత్యాలలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందింది. మృతురాలి తల్లి పోషవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భార్యను వేధించిన వ్యక్తికి ఏడాది జైలు శిక్ష

సిరిసిల్ల క్రైం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): అదనపు కట్నం కోసం భార్యను వేధించిన సిరిసిల్ల పట్టణం సిద్దుల వాడకుచెందిన కర్లబత్తుల ప్రేమ్‌సాగర్ రావుకు ఏడాదిజైలు శిక్షతోపాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ బుధవారం సిరిసిల్ల ప్రథమశ్రేణి న్యాయమూర్తి ప్రవీణ్ తీర్పు వెల్లడించినట్లు సిరిసిల్ల టౌన్‌సీఐ కె కృష్ణ తెలిపారు. ఆయన వివరాలప్రకారం... సిరిసిల్ల పట్టణంలోని సిద్దులవాడకు చెందిన కర్లబత్తుల పద్మావతికి మాజీఏఈఈ కర్లబత్తుల ప్రేమ్ సాగర్‌రావుతో 31సంవత్సరాల క్రితం వివాహమైంది. ఈ దంపతులకు ఇద్దరు కూతుళ్లు. ఏఈఈగా పనిచేసిన ప్రేమ్ సాగర్‌రావు సస్పెండ్ కావడంతో తాగుడుకు బానిసై తరచూ భార్య పద్మావతిని డబ్బులు అడగడమే కాకుండా ఇవ్వకుంటే కొడుతుండేవాడు. జనవరి 27, 2017న తన భర్త ప్రేమ్‌సాగర్‌రావు ఇంట్లోకి తాగివచ్చి డబ్బులు ఇవ్వమని కొట్టి మానసికంగా వేధించాడని భార్య పద్మావతి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా అప్పటి విచారణ అధికారి లియకత్ అలీ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశాడు. ఈ కేసులో కోర్టు మానిటరింగ్ అధికారి శ్రవణ్‌యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ వేముల నరేశ్ ఆరుగురు సాక్షులను ప్రవేశపెటారు. పీపీసందీప్ వాదించగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి ప్రవీణ్ నేరస్థుడైన ప్రేమ్‌సాగర్‌రావుకు ఏడాదిజైలు శిక్షతోపాటు రూ.2వేల జరిమానా విధించారని సీఐ కృష్ణ తెలిపారు.

బోర్ల విద్యుత్ వైర్లు చోరీ

గంగాధర, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): గంగాధర మండలం రంగరావుపల్లి, తాడిజెర్రిలో వ్యవసాయ బోర్ల విద్యుత్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించారు. రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడిజెర్రి, రంగరావుపల్లి గ్రామాల్లో బోర్ల డబ్బాలకు ఎప్పటిలాగే మంగళవారం తాళంవేసి వెళ్లారు. బుధవారం పొలాలకు వెళ్లిన రైతులకు డబ్బా నుంచి బోరు మోటారుకు వేసిన వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరించి ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. తాడిజెర్రిలోని ఐదుగురు రైతులు, రంగరావుపల్లిలో ఒక్కరైతుకు చెందిన 4వందల మీటర్లవైరును ఎత్తుకెళ్లారు. వైరు విలువ 52వేలు ఉంటుందని బాధిత రైతులు తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు రైతులు తెలిపారు.

నష్టపరిహారం చెల్లించాకే షెడ్డును కూల్చండి

- సబ్‌స్టేషన్ పనులను అడ్డుకున్న బాధితులు


షెడ్డును కూల్చకుండా అడ్డుగా నిల్చున్న బాధితులు

వేములవాడ టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వేములవాడ మండలం రుద్రవరం గ్రామానికి మంజూరైన సబ్‌స్టేషన్ స్థలంలోని షెడ్డును సంబంధిత అధికారులు కూల్చేందుకు ప్రయత్నించగా, భూయజమానులు తమకు నష్టపరిహారం అందలేదని, పరిహారం వచ్చిన తర్వాతే షెడ్డును కూల్చాలని పనులను అడ్డుకున్నారు. వేములవాడ మండలం అనుపురం గ్రామానికి చెందిన నాంపల్లి రాజయ్యకు చెందిన 383, 384 సర్వే నంబర్ గల స్థలంలో షెడ్డు ఏర్పాటు చేసుకున్నారు. సదరు షెడ్డుకు ఇప్పటి వరకు నష్టపరిహారం రాలేదని, నష్టపరిహారం చెల్లించిన తరువాతనే షెడ్డును కూల్చాలని భీష్మించుకు కూర్చున్నారు. దీంతో చేసేదేమి లేక సంబంధిత అధికారులు అక్కడి నుంచి తిరిగి వెళ్లిపోయారు. నష్టపరిహారం చెల్లించకుండా తమ షెడ్డును కూల్చివేస్తే తరువాత జరుగు సంఘటనలకు అధికారులు బాధ్యత వహించాలని భూయజమాని ఆవేదన వ్యక్తం చేశారు.

అంతర్రాష్ట్ర దొంగ రిమాండ్

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడిన మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను బుధవారం రిమాండ్‌కు తరలించామని కరీంనగర్ రూరల్ ఏఎస్పీ శుభం ప్రకాశ్ తెలిపారు. ఈ మేరకు విలేకరులకు వివరాలు వెల్లడించారు. గతేడాది జూలైలో కరీంనగర్ రూరల్ పోలీసు స్టేషన్ పరిధిలోని గుంటూరుపల్లిలో తాళం వేసి ఉన్న ఇంట్లోకి చొరబడిన దొంగలు 2.25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. అనంతరం మల్కాపూర్ రోడ్డులోని పీవీఆర్ గార్డెన్స్ సమీపంలో కె.రాజేంద్రప్రసాద్ ఇంటి తాళాలు పగలగొట్టి మద్యం సీసాలతో పాటు హీరో హోండా మోటార్ సైకిల్‌ను దొంగిలించారు. ఈ ఘటనలపై కరీంనగర్ రూరల్, కొత్తపల్లి పోలీసులు కేసు విచారణ చేపట్టారు. దర్యాప్తులో నిందితులు మధ్యప్రదేశ్ రాష్ట్రం ధార్ జిల్లాకు చెందిన ప్రదీప్, విక్రమ్, హత్రు సింగ్, జితేన్‌గా గుర్తించారు. కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ పోలీసుఠాణాలో రెండు కేసులు నమోదు చేశారు. ఈ కేసుల్లో ప్రధాన నిందితుడైన ప్రదీప్‌ను గత మార్చిలో రిమాండ్‌కు తరలించామని ఏఎస్పీ శుభం ప్రకాశ్ తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడైన హత్రుసింగ్ మధ్యప్రదేశ్‌లోని ధార్ జిల్లా నరవాలిలో ఉన్నాడని సమాచారం రావడంతో, కొత్తపల్లి ఎస్ఐ సాంబమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం అక్కడికి వెళ్లిందని, మంగళవారం నిందితుడిని అరెస్టు చేసి కరీంనగర్‌కు తీసుకొచ్చిందని తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు విక్రమ్, జితేన్ పరారీలో ఉన్నారని, వారిని పట్టుకోవడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మండల శివారులోని వెలిచాల ఎక్స్ రోడ్డు వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లి మండలం నాగులమల్యాల గ్రామానికిచెందిన మొగిలిపాలెం గంగరాజు(42) మృతి చెందాడని కొత్తపల్లి పోలీసులు తెలిపారు. గంగరాజు గంగాధర మండలం సర్వారెడ్డిపల్లిలో పని ముగించుకొని తనబైక్‌పై నాగులమల్యాలకు బయల్దేరాడు. వెలిచాల ఎక్స్‌రోడ్డు వద్ద ఒకలారీ అతివేగంగా వచ్చి బైక్‌ను ఢీకొట్టింది. దీంతో గంగరాజు ఎగిరి రోడ్డుపై పడ్డాడు. తీవ్రగాయాలతో గంగరాజు అక్కడికక్కడే మృతి చెందినట్లు, మృతుడి కొడుకు ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అదృశ్యమైన కార్యదర్శి ఆచూకీ తిరుపతిలో లభ్యం..

- 48 గంటల ఉత్కంఠకు తెర

తంగళ్లపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): అదృశ్యమైన తంగళ్లపల్లి మండలం బద్దెనపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రియాంక తిరుపతిలో దొరికింది. గత రెండు రోజులుగా కార్యదర్శి అదృశ్యంపై రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలకాలం ఎట్టకేలకు పోలీసులు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఆంధ్రప్రదేశ్ తిరుపతిలో ఉన్నట్టు గుర్తించారు. కార్యదర్శి తండ్రి రాజేష్ బంధువులతో కలిసి పోలీసుల సహకారంతో ప్రియాంక ఉన్న చోటుకు బుధవారం చేరుకున్నారు. కాగా, కార్యదర్శి ప్రియాంకను 'ఆంధ్రజ్యోతి' ఫోన్లో సంప్రదించగా, రాజీనామా చేయడానికి గల కారణాలను వివరించింది. గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తనను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని అందుకే రాజీనామా చేసి తిరుపతి వెళ్లినట్లు వివరించారు. నిబంధనల ప్రకారం ఉద్యోగం చేస్తే అవమానాలు ఎదురవుతున్నాయని, ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్న పరిశీలించే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. తల్లిదండ్రులు తనను క్షమించాలని వేడుకుంది. కాగా, ప్రియాంకను తీసుకొని తిరుపతి నుంచి బయలుదేరినట్టు, రాత్రి వరకు చేరుకుంటామని కార్యదర్శి తండ్రి రాజేశం తెలిపారు. 48 గంటలుగా కార్యదర్శి అదృశ్యంతో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది.

తండ్రిపై దాడి కేసులో కుమారుడి అరెస్ట్

ధర్మపురి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ధర్మపురి మండలం కొసునూర్‌పల్లె గ్రామంలో తండ్రి వేముల సుకేందర్‌రెడ్డిపై రోకలి బండతో దాడి చేసిన కేసులో కొడుకు వేముల విక్రం రెడ్డిని బుధవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించినట్లు ఎస్ఐ ఉదయ్‌కుమార్ తెలిపారు. మార్చి 20న సుకేందర్ రెడ్డితో ఇంటి వద్ద గొడవ పడి కొడుకు విక్రంరెడ్డి రోకలి బండతో గాయపరచినట్లు ఆయన పేర్కొన్నారు. అప్పటి నుంచి పరారీలో ఉన్న విక్రంరెడ్డిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరచగా మెజిస్ట్రేట్ జైలుకు పంపించినట్లు ఆయన తెలిపారు.

కారును ఢీ కొట్టిన ఆర్టీసీ బస్సు

శంకరపట్నం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలం కొత్తగట్టు గ్రామశివారులో బుధవారం కారును ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరిఖనికి చెందిన ఓ కుటుంబం వరంగల్‌లో వివాహానికి హాజరయ్యేందుకు కారులో వెళ్తున్నారు. వరంగల్‌డిపోకు చెందిన బస్సు నిజామా బాద్‌కు ప్రయాణికులతో వెళ్తోంది. మార్గ మధ్యలో కొత్తగట్టు శివారులో కారును బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారుముందు భాగం దెబ్బతింది. విషయం తెలుసుకున్న బ్లూకోల్ట్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కాగా ఈ ప్రమాదంలో ఎవరికి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

కంకర పోశారు.. తారు వేయడం మరిచారు

మానకొండూర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవంపల్లి-కొండపల్కల రోడ్డు నిర్మాణానికి కంకర పోసి నెలలు గడుస్తున్నా ఇంతవరకు తారు వేయలేదు. దీంతో రెండు గ్రామాలకు చెందిన ప్రజలు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుపై పోసిన కంకరతో ద్విచక్రవాహనాలు అదుపుతప్పి పడిపోతున్నాయి. ఈ రోడ్డుపైన ప్రయాణించాలంటేనే జంకుతున్నారు. మండలంలోని లలితాపూర్ నుంచి దేవంపల్లి వరకు తారు రోడ్డు పూర్తిగా చెడిపోయింది. దీంతో లలితాపూర్ నుంచి దేవంపల్లి మీదుగా కొండపల్కల వరకు ఏడు కిలోమీటర్ల తారు రోడ్డు నిర్మాణానికి రూ.2,47,70,000 రూపాయలు మంజూరు అయ్యాయి. ఈ రోడ్డు నిర్మాణం పూర్తైతే కొండపల్కల గ్రామస్థులు దేవంపల్లి, అన్నారం మీదుగా కరీంనగర్ ప్రయాణం సులభమవుతుంది. రోడ్డు నిర్మాణం త్వరగా చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


కంకరతో కూడిన దేవంపల్లి-కొండపల్కల రోడ్డు

సిరిసిల్లలో వర్షం

- కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 23 (అంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంతోపాటు విలీన గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని పలుప్రాంతంలో చెట్లు విరిగిపోయాయి. అలాగే విలీన గ్రామాలైన పెద్దూర్, పెద్దబోనాల, చిన్నబోనాల, చంద్రంపేట, రగుడు గ్రామాలల్లో ఏర్పాటు చేసి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం వర్షానికి తడిసిపోవడంతో రైతులు ఇబ్బం దులకు గురయ్యారు. కుప్పలపై టార్పాలిన్ కవరు కప్పినా కూడా ధాన్యం తడిసిపోయింది.


పెద్దూర్ కొనుగోలు కేంద్రంలో ధాన్యం కుప్పలపై ఉన్న నీటిని తీసేస్తున్న రైతులు

ఏసీబీ వలలో ఇద్దరు ఎస్సారెస్పీ అధికారులు

- బిల్స్ మంజూరు కోసం సహోద్యోగి వద్ద లంచం డిమాండ్


ఏసీబీకి పట్టుబడిన అధికారులు


బాధితుడు ఇజాజ్

సుల్తానాబాద్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): సహ ఉద్యోగి మెడికల్ లీవ్ బిల్స్ మంజూరు కోసం 20 వేల రూపాయలు లంచం డిమాండ్ చేసిన ఇద్దరు ఎస్సారెస్పీ ఉద్యోగులు బుధవారం ఏబీసీకి చిక్కారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ శ్రీరాంసాగర్ ప్రాజెక్టు డివిజన్ నంబర్ 6 కార్యాలయంలో రికార్డు అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఇజాజ్ ఉల్‌హక్ మూడు నెలలు మెడికల్ లీవ్‌లో ఉన్నాడు. అనంతరం విధుల్లో చేరిన ఇజాజ్ ఉల్‌హక్ లీవ్‌కు సంబంధించిన బిల్లుల మంజూరుకు దరఖాస్తు పెట్టుకున్నాడు. 88రోజుల మెడికల్ లీవ్స్‌కు సంబంధించి 2.40లక్షల రూపాయల బిల్స్ ఆయనకు రావాల్సి ఉంది.

బిల్స్ రికార్డు చేయడానికి సుల్తానాబాద్‌లోని ఎస్సారెస్పీ ఆఫీస్‌లో పనిచేస్తున్న సూపరింటెండెంట్ డి శ్రీధర్‌బాబు, సీనియర్ అసిస్టెంట్ సురేష్ 20వేల రూపాయల లంచం డిమాండ్ చేశారు. దీంతో ఇజాజ్ ఉల్‌హక్ ఈ నెల 19న కరీంనగర్‌లోని ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారి సూచనమేరకు బుధవారం సుల్తానాబాద్‌లోని ఎస్సారెస్పీ ఆఫీసులో సూపరింటెండెంట్ శ్రీధర్ బాబు, సీనియర్ అసిస్టెంట్ సురేష్‌కు 20వేల రూపాయల లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో దాడిచేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని శ్రీధర్‌బాబు, సురేష్‌ను ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో డీఎస్పీ రమణమూర్తి, సీఐలు కృష్ణ, పున్నం చందర్, సిబ్బంది పాల్గొన్నారు.

భగవద్గీతకు యునెస్కో గుర్తింపు

హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా వాసులు

కరీంనగర్ కల్చరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా హిందూ మత పవిత్ర గ్రంథమైన భగవద్గీతకు యునెస్కో గుర్తింపు లభించింది. భగవద్గీతతోపాటు భరత ముని రాసిన నాట్య శాస్త్రానికి కూడా గుర్తింపు దక్కింది. యునెస్కో తన మెమరి ఆఫ్ వరల్డ్ రికార్డులో ఈ రెండింటికి చోటు కల్పించింది. ఈ విషయంపై జిల్లా వాసులు, గీతాపారాయణపరులు, వివిధ ఆధ్యాత్మిక, భజన, భక్తి, భజన సంగీత విభాగాలకు చెందినవారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గీతా జయంతికి కార్యక్రమాలు కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.

ఆనంద జీవన ప్రయాణానికి గీత అవసరం

అక్షయచైతన్య, కరీంనగర్ చిన్మయమిషన్ ఆచార్యుడు



సవాళ్లు, సమస్యలకు పరిష్కారం చూపి ఆనంద జీవన ప్రయాణం చేసేందుకు ఉన్నత సూత్రాలను, నైతిక విలువలను అందించే జ్ఞాన సంపద భగవద్గీత. యునెస్కో గుర్తింపుతో గీత ప్రపంచానికి మార్గనిర్దేశనం చేస్తుందని ఋజువైంది.

గర్వకారణం : బండ సత్తయ్య, గీతా భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు



భగవద్గీతకు యునెస్కో గుర్తింపు రావడం గర్వకారణం. గీతను మరిస్తే మనల్ని మనమే మరచినట్లు. గీతా భక్త సమాజం ద్వారా 14 వేల పుస్తకాలు ముద్రించాము. 10 వేల వరకు ఉచితంగా పంపిణీ చేశాం.

భగవద్గీత సారాంశాన్ని అర్థం చేసుకోవాలి

విష్ణుసేవానందగిరి స్వామి, మళయాళ సద్గురు గీతామందిర సన్యాస మఠం



భగవద్గీత మానవుల నుదుటి గీతగా చెబుతారు. భగవద్గీతలోని సూక్ష్మలను, సారాంశాన్ని అందరూ అర్థం చేసుకొని ఆచరణలో పెడితే జీవితాలు సుగమం అవుతతాయి. గీతను నిత్య పారాయణం చేయాలి. దీంతో మానసిక, శారీరక, లౌకిక ప్రశాంతత చేకూరుతుంది.

విస్తర్లే వారి జీవనాధారం

విస్తరాకులు కుడుతూ ఉపాధి పొందుతున్న రామోజిపేట మహిళలు



విస్తరాకులు కుడుతున్న మహిళలు

ఇల్లంతకుంట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ఇల్లంతకుంట మండల కేంద్రానికి దూరంగా చుట్టూ గుట్టల మధ్య ఉండే రామోజిపేట గ్రామానికి ఓ ప్రత్యేకత ఉంది. గ్రామానికి చెందిన దాదాపు 50 మంది మహిళలు 30 సంవత్సరాలుగా మోదుగ ఆకులతో విస్తర్లు కుడుతూ ఉపాధి పొందుతున్నారు. పేపర్‌ప్లేట్లు మార్కెట్‌లోకి రావడం వల్ల విస్తరాకులు ఆదరణ కోల్పోయినా ఇటీవల పరిణామాలతో మళ్లీ ప్రజలు విస్తరాకుల వైపు మొగ్గు చూపుతున్నారు. గతంలో గ్రామసమీపంలోని గోకరిగుట్ట, ఎడ్లోనిబోరు, ఏపగుట్టలకు ఉదయమే వెళ్లి మోదుగ ఆకులు తెచ్చుకునేవారు. ప్రస్తుతం మోదుగు చెట్లు తగ్గడంతో ఇతర ప్రాంతాలకు వెళ్లి ఆకులు తెచ్చుకుంటున్నారు. తెచ్చిన ఆకులను ఎండబెట్టి కొద్ది రోజుల తర్వాత విస్తరాకులు కుడుతారు. ప్రతి ఇంటి ఎదుట మోదుగ ఆకుల కట్టలు కనిపిస్తుంటాయి. 80 విస్తర్లు కట్టగా కట్టి అమ్ముతుంటారు. కట్టకు 130 రూపాయల వరకు అమ్ముతున్నారు. ఇక్కడి నుంచి సిరిసిల్ల, వేములవాడ, ధర్మపురి, కొండగట్టు తదితర ప్రాంతాలకు తీసుకవెళ్లి అమ్ముతుంటారు. గ్రామానికి సైతం ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి కొనుగోలు చేసి తీసుకొని వెళుతుంటారు.



ఇళ్ల ఎదుట ఆరబెట్టిన మోదుగ ఆకు

విస్తరాకులతో ఉపాధి పొందుతున్నాం..

ఈదుల్ల పుష్ప, గృహిణి రామోజిపేట



గ్రామంలోని మహిళలు మధ్యాహ్నం సమయంలో విస్తరాకులు కుడుతూ ఉపాధిపొందుతున్నాం. మోదుగ ఆకులు దొరకక ఇబ్బంది పడుతున్నాం. అటవీ ప్రాంతానికి వెళ్లినప్పుడు కొన్ని సార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం విస్తారాకులు కుట్టడాన్ని కుటీర పరిశ్రమగా గుర్తించి రుణసహాయం అందించాలి.

మోదుగు ఆకులు దొరకడం లేదు..

బెజ్జంకి జయ, గృహిణి రామోజిపేట





విస్తరాకులు కుట్టడం వల్ల కొన్ని డబ్బులు వస్తున్నాయి. పుణ్యక్షేత్రాల వద్ద అమ్మకాలు ఎక్కువగా ఉంటాయి. కుట్టిన విస్తర్లు అమ్మడానికి ఇబ్బంది అవుతుంది. రవాణా చార్జీలు ఎక్కువ అవుతున్నాయి. ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి. బీడుభూములను సాగుచేస్తుండటం వల్ల మోదుగ ఆకులు దొరకడం కష్టంగా మారింది.

కాంగ్రెస్ పాలనలో తిరోగమనంలో రాష్ట్రం

- ఏ ఎన్నిక జరిగినా ఎగిరేది గులాబీ జెండాయే
- శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

పెద్దపల్లి, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తున్నదని, రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా ఎగిరేది గులాబీ జెండాయేనని శాసన మండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. సింగరేణి బొగ్గు గనులను ప్రైవేట్ పరం కాకుండా కేసీఆర్ కాపాడితే, వాటిని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్రం వద్ద తాకట్టు పెట్టారని ఆరోపించారు. బుధవారం పెద్దపల్లిలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక ప్రాంతీయ పార్టీని 25 ఏళ్లు నడపడం ఆషామాషీ కాదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పుట్టుకు వచ్చిన 160 నుంచి 170 ప్రాంతీయ పార్టీలు నిలవలేకపోయాయని, ఒక్క టీడీపీ, బీఆర్ఎస్ మాత్రమే తట్టుకుని నిలబడ్డాయన్నారు. గులాబీ కండువా కనబడితే కొట్టుకోని గుండె లేదన్నారు. దేశానికే ఆదర్శంగా కేసీఆర్ తీసుక వచ్చిన రైతు బంధు పథకాన్ని కాంగ్రెస్ పార్టీ నీరుగార్చిందన్నారు.

రైతులకు భరోసా లేకుండా చేసిందన్నారు. నార్లు పోస్తే నీళ్లు వచ్చే పరిస్థితి లేదని, పండిన పంటను కొనే దిక్కులేదని అన్నారు. గ్రూపు-1 నియామకాల్లో అంతటా అవినీతి జరిగిందని, అనేక మంది నిరుద్యోగులకు అన్యాయం జరిగిందన్నారు. కేసీఆర్ కిట్‌ను అమలు చేయక, ప్రభుత్వ ఆసుపత్రులకు ప్రసవాల కోసం మహిళలు రావడం లేదని, మళ్లీ ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్నారని మండిపడ్డారు. లాభాల వాటా ఇచ్చే విషయంలోనూ కాంగ్రెస్ సింగరేణి కార్మికులను మోసం చేసిందన్నారు. వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, దాసరి మనోహర్‌రెడ్డి, పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మన్‌రావు, టీఎస్‌టీఎస్ మాజీ చైర్మన్ చిరుమళ్ల రాకేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్, పార్టీ నాయకులు గంటా రాములు యాదవ్, దాసరి ఉష, పెంట రాజేష్, ఉప్పు రాజు కుమార్, బండారి శ్రీనివాస్‌గౌడ్, మర్కు లక్ష్మన్, పసుల చరణ్, బాలాజీరావు, బొడ్డు రవీందర్, నారాయణదాసు మారుతి పాల్గొన్నారు.

జేఎన్టీయూలో కొనసాగుతున్న కాంట్రాక్ట్ అధ్యాపకుల సమ్మె

కొడిమ్యాల, ఏప్రిల్23 (ఆంధ్రజ్యోతి): కొడిమ్యాల మండలం నాచుపల్లి జేఎన్టీయూలో కాంట్రాక్ట్ అధ్యాపకులు చేస్తున్న సమ్మె బుధవారం ఐదో రోజుకు చేరుకుంది. కాంట్రాక్ట్ అధ్యాపకులు బైక్‌లపై ర్యాలీగా వెళ్లి కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనం చేసుకొని తమ సమస్యలను పరిష్కరించాలని స్వామి వారికి వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం తమను రెగ్యులరైజేషన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాప కులు డాక్టర్ రాజేష్, శ్రీనివాసారావు, యామిని, సుజాత, మధుకర్, రాజు పాల్గొన్నారు.



కొండగట్టు అంజన్న ఆలయ ఆవరణలో కాంట్రాక్ట్ అధ్యాపకులు

పీసీసీ అబ్జర్వర్లుగా సత్యనారాయణ, శ్రీనివాస్ నియామకం

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : సిరిసిల్ల పట్టణానికి చెందిన గ్రంథాలయం జిల్లా చైర్మన్ నాగుల సత్యనారాయణను కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అబ్జర్వర్‌గా, టీపీసీసీ సభ్యుడు సంగీతం శ్రీనివాస్‌ను పెద్దపెల్లి కాంగ్రెస్ పార్టీ జిల్లా అబ్బర్వర్‌గా నియమిస్తూ బుధవారం ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి ఇచ్చిన బాధ్యతలను స్వీకరిస్తున్నామన్నారు. జిల్లాలో పార్టీ శ్రేణులను కలుపుకొని పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామన్నారు.



నాగుల సత్యనారాయణ



సంగీతం శ్రీనివాస్

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా సమ్మయ్య



భగత్‌నగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా పిట్టల సమ్మయ్య ఎన్నికయ్యారు. రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్‌లో యూనియన్ రాష్ట్ర నాలుగో మహాసభలు మూడు రోజులు కొనసాగాయి. ఇందులో కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలానికి చెందిన పిట్టల సమ్మయ్య రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కావడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లా నుంచి రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా గందె కొమురయ్య, రేగుల కుమార్ ఎన్నికయ్యారు. వారి ఎన్నికపై యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్, అనిశెట్టి చంద్రయ్య, కన్నం సదానందం, కార్యదర్శి ఖాన్ పాష, లక్ష్మణ్, బాదుల్లా నాయకులు జగన్, రమేష్ హర్షం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌ను

అడుగడుగునా అవమానించింది..

బీజేపీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్

సిరిసిల్ల రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి) : భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించందని, అంబేద్కర్ ఆశయ సాధనతో ముందుకు సాగాలని భారతీయ జనతాపార్టీ దళిత మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ కోరారు. భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బుధవారం జిల్లా సదస్సును జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపీ అధ్యక్షతన జరిగింది.

ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. అంబేద్కర్ చనిపోతే ఆయన అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి ఆయన పార్థివదేహాన్ని తర లించిందన్నారు. పార్థివదేహం తరలింపునకు అయ్యే విమాన చార్జీలు, బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణికి నోటీసులు పంపించిన చరిత్ర కాంగ్రెస్‌కు ఉందన్నారు. శ్యాంప్రసాద్ ముఖర్జీ, పండింత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచి అంబేద్కర్‌కు ఆయన ఆలోచనలకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోందన్నా రు. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు దళితుడైన రామ్‌నాథ్ కోవింద్‌ను రాష్ట్రపతిగా చేసిందన్నారు. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్‌కు భారతరతన్న కోసం బీజేపీ కృషి చేసిందన్నారు.

ఈ సదస్సులో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జెనవాడే సంగప్ప, దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుమ్మరి శంకర్, రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎర్ర మహేష్, అల్లాడి రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మ్యాన రాంప్రసాద్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొక్కు దేవేందర్ యాదవ్, జిల్లా కార్యదర్శి రేగుల దేవేం దర్, కరీంనగర్ పార్లమెంటరీ కో-కన్వీ నర్ అడెపు రవీందర్, అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్‌లు కారెడ్ల మల్లారెడ్డి, మరుతు సత్తయ్య, జిల్లా అధికార ప్రతి నిధి బర్కం నవీన్ యాదవ్, సంతోష్ రెడ్డి, అంబేద్కర్ జయంతి ఉత్సవాల కన్వీనర్ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు చంటి మహేష్, కో-కన్వీనర్ కొంపెల్లి రాజేందర్, యాదగిరి, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ పాల్గొన్నారు.



సిరిసిల్లలో బీజేపీ సదస్సులో మాట్లాడుతున్న ఎస్ కుమార్

పగిలిన ఎన్టీపీసీ యాష్‌పాండ్ పైపులైన్



ఇళ్లలోకి చేరిన బూడిద నీరు

అంతర్గాం, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల పరిధిలోని కుందనపల్లి ఏరియాలో గల అక్బర్‌నగర్ కాలనీలో బుధవారం ఎన్టీపీసీ యాష్ పాండ్‌కు వెళ్లే పైపులైన్ పగలడంతో సమీపంలోని ఇళ్లలోకి బూడిద నీరు చేరి కాలనీమొత్తం జలమయమైంది. ఎన్టీపీసీ నుంచి కుందనపల్లి యాష్ పాండ్ వెళ్లే పైపులైన్ ఇళ్లను ఆనుకొని ఉండడంతో పైపులైన్ పగలగా బూడిద నీరు లీకేజీ గంటపాటు కొనసాగింది. భయాందోళనతో కాలనీవాసులు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న ఎన్టీపీసీ అధికారులు పైపులైన్‌కు బూడిద నీటి సరఫరా నిలిపివేయడంతో కాలనీవాసులు ఊపిరి పీల్చుకున్నారు. అప్పటికే సమీపంలోని ఇళ్లతో పాటు వందమీటర్ల మేరకు రహదారిపై బూడిద చేరడంతో ప్రజల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఎన్టీపీసీ యాజమాన్యం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని అక్బర్‌నగర్ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్లలోకి మొత్తం బూడిద నీరు చేరడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీని స్థానిక రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, కాంగ్రెస్ నాయకుడు ఎండీ ఆసిఫ్ సందర్శించారు. ఎన్టీపీసీ అధికారులు అటువైపు రాకపోవడంతో కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

రాజన్న హుండీ ఆదాయం

రూ. 2.01 కోట్లు

184 గ్రాముల బంగారం, 12 కిలోల 300 గ్రాముల వెండి




హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న సిబ్బంది

వేములవాడ కల్చరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజ రాజేశ్వర స్వామివారి ఆలయ ఖజానాకు రూ. 2 కోట్ల ఒక లక్ష 53 వేల 852 నగదు సమకూరినట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి వెల్లడించారు. రాజన్న ఆలయ ఆవరణలోని ఓపెన్‌స్లాబ్‌లో గత 29 రోజుల హుండీలను అత్యంత భద్రత మధ్య బుధవారం లెక్కించారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయానికి రూ. 2 కోట్ల ఒక లక్ష 53 వేల 852 నగదు ఆదాయం రాగా 184 గ్రాముల మిశ్రమ బంగారం, 12 కిలోల 300 గ్రాముల వెండి సమకూరినట్లు తెలిపారు. హుండీల లెక్కింపును ఆలయ ఈవో వినోద్‌రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ సహాయ కమిషనర్ కార్యలయ డివిజనల్ ఇన్ స్పెక్టర్ ఎస్పీఎఫ్ సిబ్బంది, శివరామకృష్ణ భజన మండలి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వసతిగృహాల నిర్మాణానికి మోక్షమెప్పుడో..?

- కొండగట్టు పర్యటనలో ఏపీ డిప్యూటీ సీఎంకు అధికారుల వినతి
- అంజన్న ఘాట్ రోడ్డు సమీపంలో టీటీడీ ఇంజనీరింగ్ అధికారుల స్థల పరిశీలన
- పనులు ప్రారంభించకపోవడంతో భక్తుల ఇక్కట్లు





ప్రతిపాదిత వంద గదుల నిర్మాణ ప్రాంతం

మల్యాల, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కొండగట్టు అంజనేయస్వామి దేవస్థానం పరిధిలో ప్రతిపాదిత తిరుమల తిరుపతి దేవస్థానాల వంద గదుల నిర్మాణం ఊసే లేదు.

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక గతేడాది జూన్ 29న కొండగట్టు ఆంజనేయస్వామి దర్శనానికి వచ్చిన ఏపీ డిప్యూటి సీఎం పవన్‌కళ్యాణ్‌కు తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా వంద గదుల సత్రం నిర్మాణంతో పాటు రెండు వేల మంది కూర్చునే దీక్ష విరమణ మండపం ఏర్పాటుకు కృషి చేయాలని దేవస్థానం అధికారులు, అర్చకులు వినతిపత్రం అందజేశారు. దీనికి పవన్ సానుకూలంగా స్పందించగా పలుమార్లు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో పాటు దేవస్థానం అధికారులు పవన్‌కళ్యాన్ దృష్టికి తీసుకెళ్లారు.

ఇందులో భాగంగానే గదులతో పాటు దీక్షావిరమణ మండపం నిర్మాణంకుగాను గత అక్టోబరులో తెలంగాణలో టీటీడీ ఇంజనీరింగ్ వ్యవహారాలు పర్యవేక్షించే టీటీడీ డీఈ పీవీ.నాగరాజు, ఏఈ జే.నాగరాజు కొండగట్టుకు వచ్చారు. స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి వంద గదులు, దీక్షావిరమణ మండప నిర్మాణంకు ఘాట్‌రోడ్డు పక్కన, జేఎన్‌టీయూ కళాశాల సమీపంలో దేవస్థానం భూములను పరిశీలించారు. టీటీడీ అధికారుల పరిశీలన జరిగిన పక్షం రోజుల్లోనే దేవస్థానానికి చెందిన సర్వే నం.362/1లో గదుల నిర్మాణంకు అవసరమైన స్థలం కేటాయిస్తూ టీటీడీకి కొండగట్టు దేవస్థానం తరపున లేఖ కూడా రాశారు. పనులను త్వరితగతిన ప్రారంభించాలని అందులో కోరారు. అయితే కొన్నాళ్లుగా గదుల నిర్మాణం ఊసే లేకుండా పోయింది. ఏపీ డిప్యూటి సీఎం చొరవతో కొండగట్టులో వంద గదుల నిర్మాణంకు అనుమతులు లభిస్తాయని భక్తులు, ఈ ప్రాంత వాసులు ఆశించారు. అయితే పవన్ కళ్యాణ్ వచ్చి ఏడాది సమీపిస్తున్నప్పటికీ టీటీడీ గదుల నిర్మాణం ప్రతిపాదనలు ముందుకు వెళ్లకపోవడంతో భక్తులు నిరాశ చెందుతున్నారు. టీటీడీ పాలక మండలి సమావేశంలో కొండగట్టు గదుల నిర్మాణాన్ని చర్చించేలా ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ప్రత్యేక చొరవ చూపాలని పలువురు భక్తులు కోరుతున్నారు.



టీటీడీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యం(ఫైల్)

పహల్గాం మృతులకు కొవ్వొత్తులతో నివాళి



నివాళులర్పిస్తున్న అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి, విద్యార్థినులు

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి అల్ఫోర్స్ అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. బుధవారం భగత్‌నగర్‌లోని అల్ఫోర్స్ బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. ఉగ్రవాదులదాడి పిరికి చర్యగా అభివర్ణించారు. అమాయకులను బలి చేయడం దుశ్చర్యని, చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

కరీంనగర్ క్రైం: పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన పర్యాటకులకు కరీంనగర్ ఆల్ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తాలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. అసోసియేషన్ అధ్యక్షుడు తిప్పర్తి శ్రీనివాసాచారి, ఉపాధ్యక్షులు హెచ్‌డీ అఫ్రోజ్, ఎద్దు రవి, ప్రధాన కార్యదర్శి సాత్మారాం పాల్గొన్నారు.

పర్యాటకులపై ఉగ్రదాడిని ఖండిస్తున్నట్లు ప్రజామిత్ర ప్రొగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్ అధ్యక్షుడు కొరివి వేణుగోపాల్‌ప్రకటనలో తెలిపారు.

హుజూరాబాద్: ఉగ్రమూకల దాడిని ఖండిస్తూ బీజేపీ పట్టణాధ్యక్షుడు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న జమ్మూకాశ్మీర్‌లో మతం ముసుగులో దాడి చేసిన

- అమాయకులపై దాడి దారుణం
- ఉగ్రవాదుల దాడిని ఖండించిన నాయకులు

ఉగ్రవాదుల చర్యలను దాడిని ప్రపంచదేశాలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాయన్నారు. నాయకులు కొండాల్‌రెడ్డి, వినయ్, గంగిశెట్టి ప్రభాకర్, రావుల వేణు, రాజు, వెంకట్‌రెడ్డి, సుమన్, చైతన్య, రాజు పాల్గొన్నారు.

మానకొండూర్ : మండల బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. బీజేపీ నాయకులు రాపాక ప్రవీణ్, కోటేశ్వర్, కోండ్ర సురేష్, రమేశ్, మియాపురం లక్ష్మణాచారి, కార్యకర్తలు ఉన్నారు.

శంకరపట్నం: మండల కేంద్రంలోని బీజేపీ మండలాధ్యక్షుడు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో ఉగ్రవాదానికి వ్యతిరేకంగా బస్టాండ్ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకుర్యాలీ నిర్వహించారు.

చొప్పదండి: చొప్పదండిలో అంబేద్కర్ యువజనసంఘం ఆధ్వర్యంలో మృతులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కదారి గంగరాజు,పట్టణ అధ్యక్షుడు వడ్లూరి శ్రీనివాస్,



నివాళులర్పిస్తున్న నాయకులు

సముద్రాల అంజయ్య, కల్లెపల్లి రత్నం, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు: బీజేపీ రామడుగు మండల శాఖ ఆధ్వర్యంలో గోపాల్‌రావుపేటలో కొవ్వొత్తులతో ర్యాలీలో మహిపాల్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మేకల ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్‌లో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దహనం

గణేశ్‌నగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఫహద్ ఆధ్వర్యంలో నగరంలోని తెలంగాణ చౌక్‌లో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను దహనం చేశారు. జిల్లా యువజన కాంగ్రెస్ ప్రతినిధులు గుర్రం వాసు, తాళ్లపెల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, అజీమ్, జక్కుల అఖిలేష్ తదితరులు పాల్గొన్నారు.

● బీఆర్ఎస్ మైనారిటీ సెల్ కరీంనగర్ యూనిట్ ఆధ్వర్యంలో ఉగ్రవాదుల దిష్టిబొమ్మను తెలంగాణ చౌక్‌లో దహనం చేశారు. జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ జమీలుద్దీన్, జిల్లా పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎండీ జమీలుద్దీన్. షౌకత్, సాబీర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో సెయింట్ జార్జ్ విద్యార్థి ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న డాక్టర్ ఫాతిమారెడ్డి

భగత్‌నగర్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జేఈఈ మెయిన్స్ పరీక్షలో సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ విద్యార్థి సాయి స్మరణ్ 95.5 పర్సంటైల్ సాధించాడు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో చైర్మన్ డాక్టర్ పి.ఫాతిమారెడ్డి విద్యార్థిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయి స్మరణ్ మెయిన్స్‌లో ప్రతిభకనబర్చడం అభినందనీయమన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ శివారు బొమ్మకల్‌లో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం కరీంనగర్ వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డితో కలసి కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి పురమల్ల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన దాన్యాన్ని నేరుగా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు. ప్రస్తుతం రైతుల వద్ద నుంచి ధానాన్ని కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. దళారులను నమ్మి రైతులు తక్కువ ధరకు అమ్ముకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, కపిల్ మాదవన్, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

స్మార్ట్‌సిటీ నిధుల మళ్లింపు నేరం



సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌సింగ్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): స్మార్ట్‌సిటీ నిధులు గ్రామపంచాయతీలకు మళ్లించడం నేరమని మాజీ మేయర్ సర్దార్ రవీందర్‌సింగ్ అన్నారు. బుధవారం నగరంలోని తారక హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్మార్ట్‌సిటీ నిధులు మళ్లించారని, ఆ పనులలో అవకతవకలు జరిగాయని ఐదు నెలల క్రితం తాను పోలీసులకు ఫిర్యాదు చేస్తే ఇంతవరకు చర్యలు తీసుకోలేదని అన్నారు. దీనిపై హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు ఆదేశాల మేరకు ఎఫ్ఐఆర్ చేశారని, అది కూడా బెయిల్ పొందగలిగే సెక్షన్లు పెట్టారని అన్నారు. కొద్ది రోజులకు కేసు విషయాన్ని స్టేషన్ హౌస్ ఆఫీసర్‌తో ప్రస్తావించగా కేసు కలెక్టర్‌కు బదిలీ చేసినట్లు తెలిపారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. తన హయాంలో వేసవికాలంలో పిల్లలు గ్రౌండ్‌కు వచ్చి ఆటలు ఆడుకునేవారని తెలిపారు. ప్రజా పాలన అంటే ప్రజలను ఇబ్బంది పెట్టడం కాదని, సంతోషంగా ఉంచడమని అన్నారు.

పోలీస్ కమిషనరేట్‌లో పాత వస్తువులకు వేలం

కరీంనగర్ క్రైం, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): పోలీస్ కమిషనరేట్‌లోని పాత వస్తువులను వేలం వేయనున్నట్లు సీపీ గౌస్ ఆలం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కరీంనగర్-సిరిసిల్ల బైపాస్ రోడ్డులోని కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో ఈ నెల 28వ తేదీ ఉదయం 10 గంటలకు వేలం ఉంటుందని పేర్కొన్నారు.వివరాలకు ఆర్ఐ శ్రీధర్ రెడ్డి 87126 70726, ఆర్ఎస్ఐ తిరుపతి 8712670779లో సంప్రదించాలని సూచించారు.

విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఇంటర్ ఫలితాల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన అంబేద్కర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులను మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అభినందించారు. బుధవారం ఎమ్మెల్యేను విద్యార్థులు ఆయన నివాసంలో కలిశారు. కళాశాల కరస్పాండెంట్ వై.చంద్రశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సాగర్‌గౌడ్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): తెలంగాణ గౌడ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా జాగిరి సాగర్‌గౌడ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ తనకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా చంద్రశేఖర్

సుభాష్‌నగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ప్రధానకార్యదర్శిగా చామనపల్లి చంద్రశేఖర్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు గజ్జల కాంతం ఉత్వర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన వారందరికి చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

గురుకుల కళాశాలలో ఆంగ్ల భాషా దినోత్సవం

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మండలం నగునూర్ తెలంగాణ సాంఘీక సంక్షేమ మహిళా గురుకుల కళాశాలలో అంతర్జాతీయ ఆంగ్ల భాషా దినత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ టి. మాలతి, వైస్ ప్రిన్సిపల్ సమత పాల్గొన్నారు.

వాణిజ్య పన్నుల శాఖలో ఖాళీలను భర్తీ చేయాలి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో వాణిజ్య పన్నుల శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ బుధవారం సీఎం, సీఎస్, రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీలకు ఆయా శాఖల సంఘాల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో వినతి పత్రం అందజేశారు. వాణిజ్య పన్నుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్, హుస్సేన్, టీసీటీ ఎన్జీవోస్ డివిజన్ అధ్యక్షుడు జి.భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన అనుముల జగన్‌ను హైదరాబాద్‌లో బుధవారం సన్మానించారు. మంకమ్మతోట మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు ముప్పిడి సునీల్ పాల్గొన్నారు.

వన్ నేషన్, వన్ ఎలక్షన్ సదస్సులో కరీంనగర్ న్యాయవాది

భగత్‌నగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో నిర్వహించిన వన్ నేషన్, వన్ ఎలక్షన్ సదస్సులో కరీంనగర్‌కు చెందిన న్యాయవాది నక్కా ప్రమోద్ హాజరయ్యారు. ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై ఢిల్లీలోని అంబేద్కర్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌లో మేధావులు, న్యాయవాదులు, పరిశోధక విద్యార్థులు సదస్సు నిర్వహించారు. కేంద్ర మంత్రులు మన్సుక్ మాండవియా, ధర్మేంద్ర ప్రధాన్, శివరాజ్ సింగ్ సునీల్ బన్సల్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ వైస్ ఎంపీపీకి ఎమ్మెల్యే పరామర్శ

భగత్‌నగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): కొత్తపల్లి మాజీ వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్‌ను మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బుధవారం చింతకుంటలోని శాంతినగర్‌లో పరామర్శించారు. తిరుపతి నాయక్ ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడ్డారు.

ముందుకు సాగని కొత్త రేషన్ కార్డుల సర్వే

● యాప్‌లో సాంకేతిక సమస్యలు

కరీంనగర్ రూరల్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం చేపట్టిన కొత్త రేషన్ కార్డుల సర్వే ముందుకు సాగడం లేదు. ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను గుర్తించేందుకు సర్వే చేయాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సర్వే ప్రారంభించారు. సర్వే వివరాలు నమోదు చేయాల్సిన మొబైల్ యాప్‌లో పలు సాంకేతిక సమస్యలతో అంతరాయం ఏర్పడుతోంది. ఇటీవల సాంకేతిక సమస్యలపై తహశీల్దార్ రాజు కార్యదర్శులకు అవగాహన కల్పించారు. గత నాలుగు సంవత్సరాలుగా వేలాది మంది కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. గతంలో మీసేవా కేంద్రాల ద్వారా చేసిన దరఖాస్తులు తహసీల్దార్ కార్యాలయంలో పెండింగ్‌లోనే ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించగా మొత్తం 2,960 దరఖాస్తులు వచ్చాయి. ప్రజాపాలన గ్రామ సభల్లో మొత్తం 3,080 మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆఫ్‌లైన్‌లో చేసిన దరఖాస్తులన్నీ ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు ఎక్సెల్‌షీట్‌లో పొందుపరిచి ఓ నంబరు ఇచ్చి ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో నమోదు చేశారు.

ఇంటర్‌లో తేజస్ విద్యార్థుల అత్యుత్తమ ఫలితాలు

భగత్‌నగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి): ఇంటర్మీడియెట్ ఫలితాల్లో కొత్తపల్లిలోని తేజస్ జూనియర్ కళాశాల, డిఫెన్స్ అకాడమి విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారు. బుధవారం కళాశాల ఆవరణలో ప్రతిభ చాటిన విద్యార్థులను చైర్మన్ సీహెచ్ సతీష్‌రావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్ ఎంపీసీలో ఎ.శ్రీవర్దన్ 466, బి.రిషిత్‌యాదవ్ 466, ఎం.వర్షిత్ 465, ఎ.నందీశ్వర్ 464, ఎ.విట్టల్ 462 మార్కులు సాధించారన్నారు. సీనియర్ ఎంపీసీలో కె.మారుతి 993 మార్కులు, సీనియర్ బైపీసీలో ఎ.పర్శరాములు 969 మార్కులు సాధించారన్నారు. ఈ విద్యాసంవత్సర నుంచి బాలికల కోసం ఇంటర్‌తో పాటు, డిఫెన్స్ ఉద్యోగాల కోసం, ఐఐటీ, నీట్ కోచింగ్ ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటర్‌తోపాటు, డిఫెన్స్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. అన్ని వసతులతో క్రీడా మైదానం ఉందన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న చైర్మన్ సీహెచ్ సతీష్‌రావు

ముగిసిన శిక్షణ కార్యక్రమాలు

కరీంనగర్, ఏప్రిల్ 23(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): రెండు రోజులుగా నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమాలు బుధవారం ముగిసాయి. భారత ప్రభుత్వం పరిపాలనా సంస్కరణలు, ప్రజాఫిర్యాదుల విభాగం (డీఎఆర్‌పీజీ) సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పెన్షన్ల మంత్రిత్వ శాఖ సహకారంతో పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ తెలంగాణ భాగస్వామ్యంతో కరీంనగర్ ప్రాంతీయ శిక్షణ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాకు చెందిన 35 మంది పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి

గంగాధర, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): మహిళలు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకుని ఆర్థికంగా ఎదగాలని గట్టుబూత్కూర్ మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం గట్టుబూత్కూర్‌లో ఫాతిమానగర్ అడోరేషన్‌సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్ శిక్షణకేంద్రం ఏర్పాటుచేయగా ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కుట్టుశిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ సిస్టర్ ప్రీతి, మాజీవైస్ఎంపీపీ కంకణాలరాజ్‌గోపాల్‌రెడ్డి, గ్రామస్థులు పాల్గొన్నారు.

రూ.7660 పలికిన పత్తి ధర

జమ్మికుంట, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట వ్యవసాయ మార్కెట్లో క్వింటాల్ పత్తిధర రూ.7660 పలికింది. బుధవారం మార్కెట్ యార్డుకు తొమ్మిదిమంది రైతులు 114క్వింటాళ్ల విడిపత్తి విక్రయానికి తీసుకువచ్చారు. ప్రైవేట్ ట్రేడర్స్ బహిరంగ వేలంపాట ద్వార గరిష్ఠ ధర రూ.7660, కనిష్ఠ ధర రూ.7150 చెల్లించి పత్తి కొనుగోళ్లు చేపట్టారు.

పదవిని అడ్డం పెట్టుకొని అరాచకాలకు పాల్పడుతున్న కౌశిక్‌రెడ్డి

● కేటీఆర్ ప్రోద్బలంతోనే వ్యాపారిని బెదిరించిన కౌశిక్‌రెడ్డి ● హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్



హుజూరాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతున్న వొడితెల ప్రణవ్

హుజూరాబాద్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): ప్రజల చేత ఎన్నుకోబడిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆ పదవిని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో అరాచకాలకు పాల్పడుతున్నాడని హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జీ వొడితెల ప్రణవ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కమలాపూర్ మండలం వంగపల్లి-గుండేడ్ సరిహద్దుల్లోఉన్న గ్రానైట్ వ్యాపారి కట్టం మనోజ్‌రెడ్డిని డబ్బుల కోసం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి బెదిరించడం సిగ్గుచేటన్నారు. కేటీఆర్ ప్రోద్బలంతోనే కౌశిక్‌రెడ్డి వ్యాపారిని బెదిరించారన్నారు. కౌశిక్‌రెడ్డి చర్యల వల్ల నియోజకవర్గ పరువు దిగజారి పోయిందన్నారు. గతంలో హుజూరాబాద్ ఎమ్మెల్యేలుగా పనిచేసినవారు ఏనాడు బెదిరింపులకు పాల్పడలేదన్నారు. ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి అంటేనే ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. సంచలనం కోసం కౌశిక్‌రెడ్డి చేసే పనులకు హుజూరాబాద్ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హుజూరాబాద్‌లో రావణాసురుడిగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రవర్తిస్తున్నారన్నారు. పదేళ్ల బీఆర్ఎస్‌పార్టీ నాయకులు దోచుకొని తిన్నారని, అదిచాలకమళ్లీజనాలపై దోపిడీకి దిగుతున్నారన్నారు. హుజూరాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి 16నెలలు దాటినా అభివృద్ధి కోసం ఎన్నినిధులు తెచ్చాడా తెలపాలన్నారు. ఎన్నికలముందు కౌశిక్‌రెడ్డి, అతని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేగాగెలిపిస్తే నియోజకవర్గ అభివృద్ధికి రూ.వెయ్యి కోట్లు తీసుకువస్తానని చెప్పి, ఒకరూపాయి కూడా తేలేదన్నారు. కౌశిక్‌రెడ్డికి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామాచేసి మళ్లీగెలవాలన్నారు. జమ్మూకశ్మీర్‌లో 26మంది ఉగ్రవాదుల దాడుల్లో మృతిచెందడం తీవ్రబాధాకరమన్నారు. సమావేశంలో పత్తి కృష్ణారెడ్డి, ఝాన్సీ-రవీందర్, రాజేశ్వరి-స్వామిరెడ్డి, తిరుపతి, కిరణ్, శంకర్, పుష్పలత, రాధ, నాగమణి, వంశీ తదితరులు పాల్గొన్నారు. అఫ్సర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థినిని అభినందించిన ఎమ్మెల్యే సత్యం



విద్యార్థినికి చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే

రామడుగు, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): రామడుగు ఆదర్శ పాఠశాలలో ఇంటర్ మీడియట్ సీఈసీ మొదటి సంవత్సరంలో 500లకుగాను 494మార్కులు సాధించిన బోగ శ్రీజను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. ఈ సందర్భంగా దేవిక ఫౌండేషన్ నుంచి 25వేల రూపాయల చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని పోచంపల్లిలో గల ఆదర్శపాఠశాలకు చెందిన పిల్లి అంజలి ఇంటర్ మొదటి సంవత్సరం సీఈసీలో 500మార్కులకు గాను 492మార్కులను సాధించింది. విద్యార్థినిని ప్రిన్సిపాల్ పద్మశ్రీ, అధ్యాపకులు అభినందించారు.

చెత్తాచెదారంతో డ్రైనేజీలు

హుజూరాబాద్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 6వ వార్డులోని మురికికాలువల్లో చెత్తాచెదారాన్ని తొలగించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. పది రోజులుగా పేరుకుపోయిన చెత్తపై ఎన్నిసార్లు మున్సిపల్‌కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే మురికి కాలువలోని చెత్తాచెదారాన్ని తొలగించి దుర్వాసన రాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.



చెత్తాచెదారంతో నిండిపోయిన మురికికాలువ

ఇష్టానుసారంగా సీసీరోడ్ల తవ్వకాలు

● పట్టించుకోని మున్సిపల్ అధికారులు



సైదాపూర్ ఎక్స్‌రోడ్ వద్ద ఇష్టానుసారంగా తవ్విన సీసీ రోడ్డు

హుజూరాబాద్, ఏప్రిల్ 23 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్‌లో సీసీరోడ్లను ఎలాంటి అనుమతులు లేకుండా తవ్వుతున్నారు. ఇంత జరుగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి. ఉపఎన్నికల సమయంలో పట్టణంలో అన్నపూర్ణ థియేటర్ నుంచి బాలికల ఉన్నతపాఠశాల వరకు రూ.50లక్షలతో సీసీరోడ్డు నిర్మించారు. ఈరోడ్డును అక్కడక్కడ గుర్తుతెలియని వ్యక్తులు అవసరాల కోసం తవ్వేశారు. పనులు పూర్తయినతర్వాత సదరు వ్యక్తులు అలాగేవదిలిపెట్టి వెళ్లడంతో గుంతలు ఏర్పడుతున్నాయి. దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈతవ్వకాలు రాత్రివేళల్లో చేపడుతున్నారు. పట్టణంలోని ఏ కాలనీకివెళ్లినా సీసీరోడ్లు ధ్వంసమైన స్థితిలోనే కనిపిస్తున్నాయి. అలాగే ప్రైవేట్ వ్యక్తులు కేబుళ్ల కోసం తవ్వి మట్టిని నింపకుండానే వెళ్లిపోతున్నారు. మున్సిపల్ అధికారులకు తెలిసినా కూడా పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి. వాస్తవానికి సీసీరోడ్డు తవ్వాలంటే మొదట మున్సిపల్ అధికారుల అనుమతి తీసుకోవాలి. తవ్విన గుంతను పూడ్చడానికి మున్సిపల్ కార్యాలయానికి పన్నులు చెల్లించాలి. హుజూరాబాద్‌లో మాత్రం అలాంటిది ఏం జరగడం లేదు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి సీసీరోడ్లను తవ్వకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

అవీ.. ఇవీ..

హుజూరాబాద్: హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌వద్ద ఈనెల 29న తెలంగాణ ఆల్‌పెన్షనర్స్‌అండ్‌రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లాఅధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

-పట్టణంలోని ప్రతాపవాడలో మెగా పేరెంట్స్, టీచర్స్‌మీటింగ్ బుధవారం జరిగింది. ఈకార్యక్రమానికి ఎంఈవో శ్రీనివాస్ హాజరయ్యారు.

-పట్టణంలోనిప్రతాపవాడలోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 20మంది విద్యార్థులకు గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్‌ట్రస్టు ఆధ్వర్యంలో పుస్తకాలు, పెన్నులను బుధవారం పంపిణీ చేశారు.

శంకరపట్నం: కన్నాపూర్‌లో శివసహిత భక్తాంజనేయ స్వామి ఆలయపునః నిర్మాణానికి బుధవారం భూమిపూజ చేశారు.

జమ్మికుంట రూరల్: పహల్గామ్‌లో ఉగ్రదాడికి భద్రత వైఫల్యమే కారణమని, కేంద్రం బాధ్యత వహించాలని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్ ఒకప్రకటనలో పేర్కొన్నారు.

జమ్మికుంట: జమ్మికుంట పట్టణంలోని ఎంపీఆర్ గార్డెన్ పక్కన గల సర్వే నంబర్ 793/ఎ/2, 793/బిలో ప్రభుత్వం ఏర్పాటు చేసినశ్మశానవాటిక దారికబ్జాచేసిన స్థలాన్ని బుధవారం తహసీల్దార్ పరిశీలించారు.

-తప్పటడుగులు వేసే యువతను శిక్షించడం కంటే వారికి పునరావాసం కల్పించడం ముఖ్యమని ప్రభుత్వడిగ్రీ,పీజీ కళాశాల విద్యార్థులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు. బుధవారం జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో యాంటీడ్రగ్స్‌కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్ష వర్సెస్ పునరావాసం అనే అంశంపై చర్చ నిర్వహించారు.

వీణవంక: మండలంలోని వల్బాపూర్ నుంచి మామిడాలపల్లి వరకు రోడ్డుపై ధాన్యం కుప్పలను తొలగించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు పోలీసులకు, తహసీల్దార్‌కు వినతి పత్రాలు అందిచారు.

తిమ్మాపూర్: కార్పొరేషన్ పరిధిలోని 8వడివిజన్ అలుగునూర్‌లో స్వయంభువుగా వెలసిన లక్ష్మీగణపతికి బుధవారం ఆలయనిర్మాణ పూజనిర్వహించారు.

గణేశ్‌నగర్: తెలంగాణ గిరిజన బాలుర డిగ్రీ కళాశాల కరీంనగర్‌లో బుధవారం ప్రపంచ పుస్తక దినోత్సవం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బత్తుల గణేష్ బాబు పాల్గొన్నారు.